RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## వైఎస్‌కు తగిన తనయ షర్మిల



2లో

## కొత్త పింఛన్లకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 2. సంచిక :292 మంగళవారం 09 జూలై 2024 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



2లో

## నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి

ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి

దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు

నీట్ లీక్‌పై సుప్రం ధర్మాసనం విచారణ..వాయిదా

## బిఆర్ఎస్‌కు మరో షాక్



కారు దిగిన ఎమ్మెల్సీ చల్లా

సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ

2లో

# మట్టి వినాయకులనే పూజించండి

ప్లాస్టిక్‌ను దగ్గరకు రానీయకండి

ఆలయాల్లో ఆకుల్లో ప్రసాదాలు ఇవ్వాలి

పిఠాపురం ఆలయాల నుంచి మొదలు పెట్టండి

అధికారులకు డిప్యూటి సిఎం పవన్ సూచన



**అమరావతి:** మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండగ రానున్న నేపథ్యంలో వేడుకల్ని పర్యావరణహితంగా చేసుకోవాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు పవన్ ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాలతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచించారు. మన వేడుకలు, ఉత్సవాల్లో పర్యావరణహిత వస్తువులను వాడటం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గేలా ప్రజలకు అవగాహన కల్పించాని అన్నారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో ఇవ్వడం సరికాదు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలి.



# యుద్ధ ప్రాతిపదికన.. స్కిల్ యూనివర్సిటీ

యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు

ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు

విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులకు సూచన

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,,మనసాక్షి:**రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ

మిగతా 2లో

## హిమాచల్‌లో వర్షాలకు జనజీవన అస్తవ్యస్థం

76 రహదారులను మూసివేసిన అధికారులు



**సిమ్లా:** హిమాచల్‌ప్రదేశ్‌లో కొన్ని రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. పలుచోట్ల భారీ వర్షాల నేపథ్యంలో 76 రహదారులను మూసివేశారు. వీటిలో 52 రహదారులు మండీలో ఉండగా.. 13 సిర్‌మౌర్, 6 శిమ్లాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, శిమ్లా, కంగ్రా, చంబా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాల నేపథ్యంలో సోమ, మంగళవారాల్లో పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలో పలు చోట్ల జులై 10, 11 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా

వేసిన భారత వాతావరణ శాఖ జులై 13వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గడిచిన 24గంటల్లో శిమ్లాలోని రాంపుర్ బుషార్ 33 మి.మీ.ల వర్షపాతం నమోదు కాగా.. సర్హన్ జిల్లాలో 11 ఎం.ఎం, వంగ్టూ (కిన్నార్) 8 ఎం.ఎం చొప్పున నమోదైంది. మరోవైపు, ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న వానలతో నదులు ఉప్పొంగుతున్నాయి. ప్రమాదకర పరిస్థితులు తలెత్తితే.. సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని కేంద్రం ఇప్పటికే రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.



## అక్రమ నిర్మాణాల కూల్చివేత

అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ మేయర్, కార్పొరేటర్ల అరెస్టు

భారీగా మోహరించిన పోలీసులు

ప్రభుత్వ భూముల పరిరక్షణకై కఠిన చర్యలు తప్పవు - రెవెన్యూ అధికారులు



**మేడిపల్లి, జులై08 (మన సాక్షి):-** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి సాలర్జంగ్ కంచే లోని సర్వే నెంబరు 1 లోని సీలింగ్ భూముల్లో చేపట్టిన నిర్మాణాలను సోమవారం నాడు ఉదయం రెవెన్యూ అధికారులు భారీ బందోబస్తు మద్య కూల్చివేశారు. ఈ కూల్చివేతల సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు అధిక సంఖ్యలో చేరుకుని కూల్చివేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులను పోలిసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషను కు తరలించారు.మేడిపల్లి

మిగతా 2లో

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణి దాడులు


చిన్నపిల్లల ఆసుపత్రిపై బాంబుల దాడి

20 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు



2లో

## కరీంనగర్ జిల్లా పోలీసులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బకాయిలను చెల్లించిన ప్రభుత్వం కరీంనగర్ జిల్లా పోలీసులను పట్టించుకోకపోవడం బాధాకరమని మంత్రి అన్నారు. గురుకుల విద్యాలయాలకు రూపొందించిన కొత్త టైం టేబుల్ పనివేళలను కుదించాలని లేఖలో పేర్కొన్నారు. ఉదయం 5 నుండి రాత్రి 9.30 గంటల వరకు పనివేళలు రూపొందించడంవల్ల నిద్రలేమి, మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని వెల్లడించారు. రాత్రిపూట స్టడీ అవర్, కేర్ టేకర్ విధులను కూడా టీచర్లకు అప్పగించడం సరికాదన్నారు. వార్డెన్ల పోస్టులు మంజూరైనా భర్తీ చేయకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా పోలీసులకు నెలల తరబడి టీఏ, డీఏ, పీఆర్సీ, సరెండర్ లీవ్ బిల్స్ చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. వివిధ విభాగాల్లోని దాదాపు వెయ్యి మంది పోలీసులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బకాయిలను చెల్లించిన ప్రభుత్వం కరీంనగర్ జిల్లా పోలీసులను పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. తక్షణమే టీఏ, డీఏ, పీఆర్సీ బకాయిలతోపాటు సరెండ్ లీవ్ బిల్స్ చెల్లించాలని లేఖలో తెలిపారు.



## షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు

స్పష్టం చేసిన తెలంగాణ విద్యాశాఖ

**హైదరాబాద్,మనసాక్షి:** తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసి మరిన్ని పోస్టులను జత చేసిన మెగా డీఎస్సీ నిర్వహించాలన్న డిమాండ్‌తో అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ రోజు కూడా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముందు అభ్యర్థులు ఆందోళన చేశారు. ఈ ఆందోళనను పట్టించుకోకుండా ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11 నుండి వెబ్ సైట్‌లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్స్ ఉండనున్నాయి. ఈ నెల 18 నుంచి వచ్చే నెల 5 వరకు డీఎస్సీ జరగనున్నాయి.

# కొత్త పింఛన్లకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి

హైదరాబాద్: తెలంగాణలో కొత్త సామాజిక పింఛన్ల మంజూరు కోసం అర్హుల జాబితాను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగులో ఉన్నవి, తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అందిన దరఖాస్తుల ఆధారంగా నివేదిక ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చినట్లు చేయూత పథకం కింద పింఛన్ల మొత్తాన్ని ప్రభుత్వం పెంచనుందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) కార్యకలాపాలపై సచివాలయంలో మంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేశ్‌కుమార్,

సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "వివిధ పథకాలకు గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లను ఇవ్వకపోవడం వల్ల కేంద్రం నిధులను సరిగా వాడుకోలేకపోయాం. మా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. అభయ హస్తం వంటి పథకాలను అమలు చేయకుండా రూ.వందల కోట్ల మహిళల పొదుపు సొమ్మును గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఆ నిధుల వివరాలను ప్రభుత్వానికి నివేదించాలి. బడ్జెట్‌లో మహిళా శక్తికి అవసరమైన నిధులు కేటాయిస్తాం" అని సీతక్క తెలిపారు

# యుద్ధ ప్రాతిపదికన..స్కిల్ యూనివర్సిటీ



అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు.

÷ుర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

÷ౌనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం,

సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి,

భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు

ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

కీవ్:: ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులతో విరుచుకుపడుతోంది. కీవ్ సహా ఆ దేశవ్యాప్తంగా పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడుల్లో 20 మంది వరకు మృతిచెందారు. 50 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. కీవ్‌లో ఉన్న హాస్పిటల్ ఓఖ్‌మాత్‌డిత్.. ఇది దేశంలోని అతిపెద్ద చిన్నారుల ఆసుపత్రి. దీనిపైనా కూడా రష్యా దాడులు చేసింది. నాలుగు నెలల వ్యవధిలో రాజధానిపై జరిగిన దాడులలో ఇదే అతిపెద్దది. పేలుళ్ల ధాటికి స్థానికంగా ఉన్న భవనాలు దద్దరిల్లాయి. కీవ్ నగరంలో ఏడుగురు మృతిచెందారు. క్రీవిరీహ్ లో 10 మంది మృతిచెందగా, దొనెట్స్క్‌లోని పోక్రోవ్స్క్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అత్యాధునిక కింజాల్ రాకెట్లను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన ఆరోపిస్తోంది. 40కి పైగా క్షిపణులతో తమ దేశంలోని ఐదు నగరాలను మాస్కో లక్ష్యంగా చేసుకున్నదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించాడు. పిల్లల ఆసుపత్రి భవనం పాక్షికంగా ధ్వంసమైందని, శిథాలల కింద చిక్కుకుపోయినవారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ప్రపంచ దేశాలు మౌనంగా ఉండకూడదన్నారు. రష్యా ఏం చేస్తుందో అందరూ గమనించాలంటూ సోషల్ మీడియా ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే, అమెరికాలో నాటో శిఖరాగ్ర సమావేశాల సమయంలో ఈ దాడులు చేసుకోవడం గమనార్హం.

# నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

న్యూఢిలీ: దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత





తహసీల్దారు హసీనా అధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి అధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం తహసీల్దారు హసీన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకై కబ్జా దారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**ముమ్మాటికి కక్ష సాధింపు చర్యలే : మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

పీర్జాదిగూడ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీ మేయర్ ను దించేందుకు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అనేక రకాల కుట్రలు చేస్తున్నాడని అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుని మరికొందరి కోసం ప్రయత్నాలు చేశారని కానీ వారు పార్టీకి వీదేయులుగా ఉండి పార్టీ మారక పోవడంతో ఆస్తులకు నష్టం కలిగించేలా భయభ్రాంతులకు గురి చేస్తూ అన్ని రకాల అనుమతులు ఉన్న ఈ నిర్మాణాలను సీలింగ్ ల్యాండ్ పేరుతో కూల్చివేతల కార్యక్రమం చేపట్టారని ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని అన్నారు.కేవలం తనను మేయర్ పదవీ నుండి దించి తన అల్లుడు ఆమర్ సింగ్ ను మేయర్ చేయడానికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అరాచక రాజకీయానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు.

**రాజకీయ ప్రయోజనాల కోసం సామాన్య ప్రజలను బలి చేయడం సరికాదు**

ఎన్.సృజన,సీపీఎం మండల కార్యదర్శి.

పీర్జాదిగూడ కార్పొరేషన్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాల కారణంగా సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన అవేదన వ్యక్తం చేశారు. సీలింగ్ ల్యాండ్ ఎక్కడ నుండి ఎక్కడి వరకు వస్తుందో అనే విషయంలో సంవత్సరాల తరబడి హద్దులు నిర్ధారించడంలో రెవెన్యూ అధికార యంత్రాంగం విఫలం అయ్యిందని అన్నారు. ఇక్కడ నిర్మాణ అనుమతులు మంజూరు చేసే సమయంలో విచారణ చేపట్టిన రెవెన్యూ, మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సీలింగ్ భూమి అని తెలియదా అని ప్రశ్నించారు. అసలు నాలుగు సంవత్సరాల క్రితం సీలింగ్ భూమి అంటు తేనె తెట్టెను కదిలించిన అప్పటి అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి లక్షల రూపాయలు వసూళ్లు చేశారని ఇప్పుడు అధికార మార్పిడి కావడంతో ప్రస్తుత అధికార పార్టీ నేతలు కూడా అదే ధోరణిలో కూల్చివేతల కార్యక్రమం చేపడుతున్నారని ఎది ఎమైన వారి స్వార్ధ రాజకీయాల కారణంగా పేద,మధ్య తరగతి ప్రజలు బలిపశువులుగా మరుతున్నారని అవేధన వ్యక్తం చేశారు.

# బిఆర్‌ఎస్‌కు మరో షాక్

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా ఒకేసారి 'కారు' దిగేశారు. దీంతో పార్టీ నుంచి వెళ్లిపోయేవారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతూనే ఉంది. అటు కాంగ్రెస్‌లో చేరికలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా తాజాగా మరో ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌ను వీడటానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సాగు నీరు అందించే నె÷-టటెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని సీఎంను ఎమ్మెల్సీ కోరారు. ఈ రోజు లేదా రేపు కాంగ్రెస్‌లొ చల్లా చేరే అవకాశం ఉంది. అయితే ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటం తో ఏమీ చేయలేని స్థితిలో గులాబీ పార్టీ ఉండిపోయింది.

# పీర్జాదిగూడ కూల్చివేతలు దారుణం

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డబ్బులు దండుకోవటం తప్ప పాలనపై ధ్యాస లేదని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీర్జాదిగూడ పరిధిలోని ప్రియ ఎన్ క్లేవ్‌లో పేదల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిందంటూ ఈటెల తీవ్రంగా స్పందించారు. అన్ని అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్నా కూల్చివేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇలాంటి నియంతృత్వ పోకడలకు పోయే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి తెలియకుండానే అధికారులు ఇళ్లు కూల్చివేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రియ ఎన్ క్లేవ్‌లో ఇళ్లు నిర్మించుకున్న వారంతా చిన్నచిన్న ఉద్యోగులు, చిరువ్యాపారులు, పేదలే అని ఈటెల తెలిపారు. ఒకవేళ ఇవి అక్రమ భూములే అయితే జీహెచ్‌ఎంసీ అధికారులు గతంలో ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. దీని వెనక రాజకీయకుట్ర దాగి ఉందని ఈటెల ఆరోపించారు. ఇళ్లు నిర్మించుకున్న స్థలం ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన రామ్ దాస్ గౌడ్ నుంచే బాధితులంతా కొనుగోలు చేశారని, పోచయ్య అనే కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరకపోవడంతోనే వివాదానికి తెరతీశారని ఆరోపించారు. భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదంటే కేసులు పెట్టి జైళ్లకు పంపాలని చూసిన గత బీఆర్ఎస్ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో గుర్తు చేసుకోవాలన్నారు.

# వైఎస్‌కు తగిన తనయ షర్మిల



గుంటూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి షర్మిల తగిన తనయ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కితాబు ఇచ్చారు. వైఎస్‌ఆర్ 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆమె ఇలా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలన్న తర్వాత అనేక కష్టాలు, ఇబ్బందులుంటాయని.. వాటిని ఎదుర్కొని నిలబడాలంటూ ఈ సందర్భంగా వైఎస్ షర్మిలకు ధైర్య వచనాలు చెప్పారు. జులై 8వ తేదీ వైఎస్‌ఆర్ జయంతి. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్‌ఆర్ జయంతి వేడుక కార్యక్రమాన్ని భారీ ఎత్తున వైయస్ షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి, ఉండవల్లి అరుణ్ కుమార్, పల్లంరాజు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. వైఎస్ విజయమ్మ కూడా పాల్గొన్నారు. వీరంతా వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నేత కె. నారాయణ మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖరరెడ్డి నిగర్వి అని అన్నారు. విమర్శలను సైతం ఆహ్వానించే తత్వం అయినదని తెలిపారు. వైఎస్‌ఆర్ నిత్యం పంచె కట్టులో ఉండేవారన్నారు. ఓసారి పంచె కట్టు గురించి అడిగితే.. ఆయన నవ్వుతూ.. నాకు సంప్రదాయమంటూ వైఎస్‌ఆర్ సమాధానం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అయితే రాజకీయాల్లో తాను, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, వైఎస్‌ఆర్ సమకాలీకులమన్నారు. నాటి నుంచి తమ మధ్య ఛలోక్తులు, సరదా సంభాషణలుండేవని తెలిపారు. పేదలు కష్టం కానీ వస్తే.. వారికి సాయం చేయకుండా వెనక్కి పంపే వారు కాదని వైఎస్‌ఆర్‌లోని సహజ గుణాన్ని ఈ సందర్భంగా కె.నారాయణ వివరించారు. అయితే వైఎస్‌ఆర్ మరణంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిందంటూ కుండ బద్దలు కొట్టారు. వైఎస్‌ఆర్ ఉండి ఉంటే.. నేడు తెలంగాణ సీఎంగా రేవంత్

రెడ్డి ఇక్కడకు వచ్చేవాడే కాదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు.. బీఆర్ఎస్ పార్టీ సైతం ఉండేది కాదన్నారు. ఉమ్మడి ఆంధప్రదేశ్‌లోనే అందరం కలిసి ఉండేవాళ్లమని చెప్పారు. వైఎస్‌ఆర్, తాను ఎప్పుడైనా ఎదురుపడితే.. తన విమర్శలను సద్విమర్శలుగా తీసుకొని.. వాటి గురించి అడిగేవారన్నారు. అలాగే తమ మధ్య ఎప్పుడూ రాజకీయంగా విబేధాలే కానీ.. వ్యక్తిగతంగా తామంతా బాగానే ఉండేవాళ్లమన్నారు. ఇక వైఎస్‌ఆర్ ఎన్నో కష్టాలు పడి.. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని వివరించారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అప్పటి నేతలు చాలా మంది వైఎస్‌ఆర్‌ను పలు రకాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. ఈ రోజు జరిగిన వైఎస్‌ఆర్ జయంతి కార్యక్రమానికి తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతోపాటు

వివిధ పార్టీల నేతలు, ఆయన అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అంచలంచలుగా ఎదిగిన తీరు, ముఖ్యమంత్రిగా ఆయన

అమలు చేసిన పథకాలు, తీసుకున్న కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా పలువురు నేతలు గుర్తు చేసుకున్నారు. మరోవైపు వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన ఈ జయంతి కార్యక్రమానికి వైసీపీలోని కీలక నేతలంతా దూరంగా ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ



**గజ్వేల్,జూలై08,మనసాక్షి**

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ మండల కేంద్రంలో గజ్వేల్ ఎమ్మార్వో కి గజ్వేల్ పట్టణ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగెం కరుణాకర్ పంజా బాలు వారి ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మార్వో కు మెమోరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ,మండల అధ్యక్షులు సంగెం కరుణాకర్, పంజా బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ఆరు మాసాలు గడుస్తున్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదు, కాలయాపన పేరుతో రైతులను మోసం చేస్తూ రైతు యొక్క ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయడం లేదు, తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాల. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి.వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 సంవత్సరం కి వెంటనే అమలు చేయాలి.తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన ను వెంటనే అమలు చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్,గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం కో కన్వీనర్లు ఎలుకంటి సురేష్ బండారు మహేష్,సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్ గజ్వేల్ మండల పట్టణ అధ్యక్షులు మనోహర్ పంజాల అశోక్, సిద్దిపేట జిల్ల ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్,కిసాన్ మోర్చా పట్టణ జనరల్ సెక్రెటరీ మలేష్ యాదవ్ ఆర్ అండర్ కాలనీ,గజ్వేల్ పట్టణ సెక్రెటరీ కోన్నె రాజశేఖర్ రెడ్డి గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, లక్ష్మ నరసింహారెడ్డి,నాయని సందీప్,అరవిందు హిమగిరి బిజెపి నాయకులు నాగు ముదిరాజ్,గజ్వేల్ పట్టణ కార్యదర్శి సింగారం కృష్ణ గౌడ్,

గజ్వేల్ పట్టణ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గుంటుకు రమేష్,తుప్పతి నరేష్ కురుమ పూర్ర నర్సింలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**కొండమల్లేపల్లి, జులై 08, మన సాక్షి:**



కొండ మల్లేపల్లి పట్టణ చౌరస్తాలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం వద్దిపట్ల గ్రామానికి చెందిన రామావత్ ముని, రామవత్ రాజశేఖర్ సోమవారం ఉదయం తెల్లవారుజామున 5:00 గంటలకు ఆటో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 19 బస్తాలు అనగా సుమారుగా 09 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**రామసముద్రం, జులై 08,మన సాక్షి:**



రామసముద్రం మండలం, ఎలకపల్లి గ్రామపంచాయతీలోని హరిజనవాడ గ్రామంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వెంకటరమణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు నడుమ, బాణ సంచాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు ఎస్. నరేంద్రబాబుమాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఆరేటి వాసు, మనోహర్,మధు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు ఎస్.నరేంద్రబాబు మాదిగ, మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవశ్యకతను మాదిగ రక్త బంధువులందరికీ వివరించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిన 30 సంవత్సరాలలో సాధించిన ఫలితాలను, అవమానాలను, పోరాటాల గురించి వివరించడం జరిగింది.అలాగే చెంబకూరు గ్రామ పంచాయతీలోని దిన్నిమీద హరిజనవాడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని మహాజన నేత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి బాణ సంచాల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ అధ్యక్షులు ఎస్.నరేంద్రబాబు మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఆరేటి వాసు, మనోహర్, మధు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, అయ్యప్ప, తిప్పన్న, సుబ్బు,విశ్వనాథ్, వాసు,సుధాకర్, వెంకటరమణ, గంగాధర్, నారాయణ, తిప్పన్న,హరి , శ్రీనాథ్, అశోక్, భాస్కర్, లక్ష్మీపతి, అలోక్,మంజు,ప్రశాంత్, నాగ, రేవంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలపై నుండి కింద పడిన గురుకుల విద్యార్థినీ...

**అందోలు, జూలై 08,మనసాక్షి :**



గురుకుల పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినీ పాఠశాల భవనంపై కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ గురుకులంలో సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... సోమవారం రాయికొడ్ మండలం గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మల్లీశ్వరీ అనే విద్యార్థినీ భవనంపై నుంచి కిందకు పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలుపడంతో సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. విద్యార్థిని కాళ్లు విరిగిపోయినట్లుగా పాఠశాల వర్గాలు తెలిపాయి. నన్ను ఎవరో తోసినట్లనిపించింది : గాయపడ్డ విద్యార్థిని మల్లీశ్వరీ

**విద్యార్థిని మల్లీశ్వరికి తీవ్రగాయాలు..**

**నన్ను ఎవరో కిందకు తోసిన ట్లనిపించిందంటున్న విద్యార్థినీ...**

**విద్యార్థినీ మానసీక స్థితి బాలే దంటున్న ప్రిన్సిపాల్..**

**సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స**

గదిలో డబ్బులు తీసుకువద్దామని ఒక చెల్లె నాకు భయం అవుతుంది రూంకు రావా అని అడిగిందని, తనను బిల్డింగ్‌లోకి రమ్మని పిలిచి, నాకంటే ముందే ఆమె గదిలోకి వెళ్లిపోయిందని తెలిపింది. తాను భవనంపై ఉన్న బకెట్లపైకి ఎక్కి కిందకు చూస్తుండగా ఎవరో నా కాళ్లు పట్టి త్రోసేసారని, తాను గోడను పట్టుకొని కొద్ది సేపు వేలాడి, కిందకు పడిపోయానని చెప్పడం గమనార్హం. గాయపడిన మల్లీశ్వరీ చెబుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

%-%విద్యార్థినీ మానసీక స్థితి విద్యార్థి తల్లిదండ్రులే చెప్పారు : ప్రిన్సిపాల్ మాన్విచంద్

విద్యార్థిని మల్లీశ్వరీ మానసిక పరిస్థితి బాగాలేదని తల్లిదండ్రులు ముందే చెప్పారని పాఠశాల ప్రిన్సిపాల్ మాన్విచంద్ తెలిపారు.

విద్యార్థులంతా కింద ఉంటే ఆ విద్యార్థిని ఒక్కతే పైకి ఎక్కిందని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్, ఇతర పెద్దలు చెప్పడం వల్లనే ఆ విద్యార్థినిని పాఠశాలలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎవరో త్రోసేసారని వస్తున్న వార్తలపై ఆమె వివరణ ఇస్తూ ఈ సంఘటన విషయమై పూర్తి విచారణ జరగాలని స్థానిక పోలీసులకు లిఖిత పూర్వకంగా తెలియజేసామని, ఎంఈఓ ఇతర అధికారులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. తమ కూతురుకు గాలి సోకిందని, ఇబ్బందులు పెడుతున్నట్లు కుటుంబ సభ్యులు చెబితే ఆ విద్యార్థిని సంగారెడ్డిలోని మానసిక వైద్యులు డాక్టర్ మధు వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించినట్లుగా తెలిపారు. గత నెల 22వ తేదిన పాఠశాలలో చేరినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# సరికొత్త చట్టాల పై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం ఎస్పీ జిల్లా సన్ ప్రీత్ సింగ్




**సూర్యాపేట,జులై 08,మన సాక్షి:**

సరికొత్త చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ప్రజా అవగాహన పోస్టర్ ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులోకి తెచ్చిన సరికొత్త న్యాయ చట్టాలను జిల్లా లో పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న చట్టాల స్థానంలో అమలులోకి వచ్చిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం, భారతీయ న్యాయ సంహిత కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించేలా, నాణ్యమైన దర్యాప్తు చేసేలా జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది అందరికీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కొత్త చట్టం పరిధిలో వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. చట్టాలను అతిక్రమించకుండ పౌరులు బాధ్యతగా నడుచుకోవాలనీ చట్టాలను గౌరవించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సీఐ లు చరమంద రాజు, రఘువీర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, శంకర్ నాయక్

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటారని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బంగారు గడ్డ నందు వైయస్సార్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ స్ఫూర్తితో పట్టణాలను పరిశుభ్రంగా స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అనే ఉద్దేశంతో 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి.. ప్రస్తుతం ఉన్న పారిశుధ్య కార్మికులతో పాటు అదనంగా వార్డ్ కి 10 మంది చొప్పున పారిశుధ్య కార్మికులను కేటాయించి,రోజుకు 12 వార్డ్ లుగా నాలుగు రోజులు 48 వార్డ్ లలో స్వచ్ఛ పట్టణం కార్యక్రమం నిర్వహించి డ్రైనేజ్లను శుభ్రంగా చేయించి రానున్న ఆగస్టు 15 ,78వ స్వతంత్ర దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో ప్రతీ డ్రైనేజ్ శుభ్రంగా ఉండేలా చేయబోతున్నాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలి


ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డిప్యూటీ డిఎంహెచ్వో దామోదర్

**శంకర్‌పల్లి: జూలై 08: (మన సాక్షి):**

సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్వో దామోదర్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అధికారులు దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫాగింగ్ చేయాలని, గడ్డి పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురికి గుంతలు లేకుండా చేయాలన్నారు. ఆయిల్ బాల్స్ వాడాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు వారు సూచించారు. ప్రతి అధికారి ఫ్రైడే ను డ్రైడే గా పాటించాలన్నారు. అధికారులంతా గ్రామాలలో విస్తృతంగా పర్యటించాలన్నారు. అంగన్వాడీలు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాజీ సర్పంచ్ సులోచన సాయిలు



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి,జులై 07 మనసాక్షి:**

మక్త మాదారం గ్రామానికి చెందిన బట్టు జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మృత దేహానికి పూలమాలతో నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య,సత్య నారాయణ గౌడ్,మహేందర్ గౌడ్, చెన్నయ్య బిక్షపతి, కృష్ణయ్య,జంగయ్య,చందు,మహేందర్,పాల్గొన్నారు.

# కంగ్టి ప్రత్యేక అధికారి

## నూతన్ కుమార్ కు సన్మానం...!




**కంగ్టి, జూలై 08, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కంగ్టి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు సోమవారం ఏడిఏ నూతన్ కుమార్ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ సెట్,సంగప్ప,దారం వెంకన్న,నర్సారెడ్డి,బస్వ,రాజు,శ్యామ్, రమేష్,విజయ్ కుమార్, ఆకాష్,ఉదయ్, ఆకాష్, భవాని, దత్త పాటిల్,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయం

**మునగాల ,జూలై 08,మన సాక్షి.**



మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రీవర్యులు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జాయంతి వేడుకలకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు పాల్గొన్నారు .అనంతరం అయన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షుడు గా, సిఎల్పీ నేత గా 2004లో 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పేద కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. 108 వాహనాలనీ ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన మహా వ్యక్తి అని అన్నారు, రైతులకి ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతు బాంధవుడు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, తాడ్వాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు దేవరం సుధీర్ రెడ్డి, చిర్రా సైదులు,సోమపంగు గోపి,జిల్లేపల్లి బాలకృష్ణ,కోండమిది గుర్వయ్య, కారింగుల వెంకన్న,కొల్లిశేట్టి నాగరాజు,జిల్లేపల్లి వెంకటేష్,బహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మార్కెట్ యార్డు ఆకస్మికంగా సందర్శన

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**



మిర్యాలగూడ మార్కెట్ యార్డుని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.మార్కెట్ యార్డు ఉద్యోగులు ఎవ్వరూ లేకపోవడంతో అక్కడి మార్కెట్ సెక్రటరీ కి ఫోన్ చేసి సిరియస్ గా హెచ్చరించారు.మార్కెట్ యార్డులో పనిచేసే ఉద్యోగుల లిస్ట్ వారి రిజిస్టర్ మార్కెట్ యార్డు పూర్తి వివరాలు వెంటనే తీసుకొని క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. ఉద్యోగులు ఎవ్వరూ లేకుండా మార్కెట్ యార్డు లో ఎమ్ చేస్తున్నారు అని అక్కడి సిబ్బందితో ఫైర్ అయ్యారు.

## ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కు ఘన నివాళి.



**ధర్మారం జులై 8మన సాక్షి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని .పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ధర్మారం మండల అధ్యక్షుడు. గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో .వై ఎస్ చిత్ర పటానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రవేశ పెట్టిన పథకాలను, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను నాయకులు స్మరించుకుంటూ వై ఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగెల లింగయ్య, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రేణుకా దేవి-రాజేశం గౌడ్, దేవి జనార్ధన్, బొల్లి స్వామి, చింతల జగన్మోహన్ రెడ్డి, కొత్త నర్సింహులు, తాళ్లపెల్లి లింగయ్య గౌడ్, సోగాల తిరుపతి, కరాటే వేణుమాధవ్, కాంపెల్లి రాజేశం, మణిశర్మ, పొన్నవేని స్వామి, కంసాని ఎల్లయ్య, దేవి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన బస్సు




### 5 గురికి స్వల్ప గాయాలు



**సూర్యాపేట,రూరల్,08 జులై,మన సాక్షి:**

బొలెరో వాహనాన్ని వెనుక నుంచి ప్రైవేట్ బస్సు ఢీకొట్టడంతో ఐదుగురికి స్వల్ప గాయాలై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని65వ జాతీయ రహదారిపై టేకుమట్ల గ్రామం వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి విజయవాడ వైపునకు ఆర్ కె ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు వెళుతున్న క్రమంలో టేకుమట్ల స్టేజి వద్దకు రాగానే ముందుగా వెళుతున్న బొలెరో వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీ కొట్టింది. దీంతో బొలెరో వాహనం డ్రైవర్ కల్లేపల్లి నవీన్ కు గాయాలయ్యాయి. వేగంగా బస్సు ఢీకొట్టడంతో రోడ్డు వెంట ఉన్న గుంతలోకి బస్సు దూసుకు పోయింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణించుచున్న నందిగామకు చెందిన విజయ్, కాంపాటి అఖిల్, కాంపాటి శైలజ, కట్ల సోమయ్య లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయాల పాలైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని రూరల్ ఎస్సై బాలు నాయక్ సందర్శించి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి, జులై 07 మనసాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీ శ్రీకాంత్ కాలనీకి చెందిన బొందల బాలస్వామి గురు స్వామి మేస్త్రి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం ఆమనగల్లు శివదీక్ష స్వాముల తెలుసుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించి 40,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఫ్రీ స్కూల్ నిర్వహణపై అవగాహన ..!

**కంగ్టి, జూలై 08, మన సాక్షి :-**



గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ నిర్వహణ పట్ల కంగ్టి మండల తడ్కల్ సెక్టర్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు నారాయణఖేడ్ పట్టణంలో అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ భవనంలో సోమవారం కంగ్టి మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ లు సుజాత, జమున తడ్కల్ సెక్టర్ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. చిన్నారులకు ప్రాథమిక విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరిచేలా, వివిధ కృత్యాలతో ఆకర్షింపజేయాలని ప్రాక్టికల్‌గా సూచించారు.ఈ కార్యక్రమంలో అజీం ప్రేమ్జీ ఫౌండేషన్ మచ్చేందర్, అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

## వనమహోత్సవం లక్ష్యం ను నెరవేర్చాలి.
## డీఆర్డీఏ ఏపీడీ శ్రీదేవి

**నేలకొండపల్లి, జులై 8 మన సాక్షి:**



వనమహోత్సవం లక్ష్యం ను నెరవేర్చాలని డీఆర్డీఏ ఏపీడీ శ్రీదేవి సూచించారు. మండలం లోని బోదులబండ, నేలకొండపల్లి, చెన్నారం పంచాయతీలలో ప్లాంటేషన్ నిర్వహణ ను సోమవారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం లో రివ్యూ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా ఇచ్చిన టార్గెట్ ను చేరుకునేందుకు కార్యచరణ ను రూపొందించాలని సూచించారు. మొక్కలు నాటే స్థలాలలో గుంటలు తీసి సిద్ధంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ. ఎక్సైజ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్అండ్బ తదితర శాఖలకు సంబంధించిన అధికారులు ఏ గ్రామాలలో నాటేందుకు సలాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో ఎంపీడీఓ యం. యర్రయ్య. ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఏవో అరుణకుమారి, ఈజీఎస్ ఈసీ శేషగిరిరావు, టీఏ లు శైలజ, యాకయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు తాకట్టు పెట్టి రోడ్డు వేశా

**డబ్బులు ఇవ్వట్లే... రహదారి పై జెసీబీ తో గండ్లు పెట్టిన బాధిత రైతు.**

**నేలకొండపల్లి, జూలై 8 మన సాక్షి:**



రైతులంతా కలిసి...పొలాలకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు కోసం తాను పెట్టిన పెట్టుబడులు ఇతర రైతులు ఇవ్వటం లేదని...అదే రహదారి ని జెసీబీ తో గండ్లు పెట్టిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మంగాపురంతండా లో ప్రధాన రహదారి నుంచి పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన గుగులోత్ నాగేశ్వరరావు అనే రైతు ఆ ప్రాంతం రైతులను సంఘటితం చేసి, రోడ్డు వేసేందుకు నిర్ణయించారు. అందుకు ఆయన బాధ్యత గా తీసుకుని రూ.10 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. అందుకు భార్య పుస్తెల తాడు, పట్టాదారు పాసు పుస్తకాలను తాకట్టు పెట్టి గత ఐదేళ క్రితం రహదారిని ఏర్పాటు చేశాడు.ఇందులో కొంత మంది రైతులు వారి వాటా ధనం ను అందించారు. ఇంకా సదరు రైతు కు దాదాపు రూ.3 లక్షల వరకు రావాల్సి ఉంది. రైతుల ఇళ్ల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన చెల్లించటం లేదు. అప్పులు ఇచ్చిన వారు ప్రతీ రోజు నాగేశ్వరరావు ఇంటికి వచ్చి వేధిస్తుండటంతో తట్టుకోలేక 10 కుంటల భూమి ని విక్రయించి అప్పులు చెల్లించాడు. దీంతో అగ్రహించిన బాధిత రైతు సోమవారం తాను వేయించిన రహదారి పై రాకపోకలు జరగకుండా జెసీబీతో 10 చోట్ల గండ్లుపెట్టించాడు. తమకు న్యాయం చేసే వరకు రహదారి నుంచి రాకపోకలు చేయనీయని అని నిరసన ప్రకటించారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

**శేరిలింగంపల్లి (జులై 08)మన సాక్షి**

శేరిలింగంపల్లి డివిజన్ ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.సోమవారం హుడా ట్రేడ్ సెంటర్ లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% డివిజన్ లోని అన్ని కాలనీలలో, బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్ లోని సీసీ రోడ్డు ను ప్రారంభించామని తెలిపారు.హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయం అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయమని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం,స్థానిక వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన సీసీ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అనంతరం తారనగర్ సాయిబాబా టెంపుల్ కల్వర్ట్ రోడ్డులో నీరు నిల్వకుండ మరమ్మతులు చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభింవ్వారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఇంజనీరింగ్ ఏఈ సునీల్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కృష్ణ రెడ్డి, పవన్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, నారాయణ, లక్ష్మణ్, సీత రామయ్య, బాలాద్రి, శర్మ, మల్లేష్, నిశాంత్, శ్రీలక్ష్మి, ప్రతాప్ రెడ్డి, కె పి రావు సంబంధిత జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన పరికి చెరువు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ జులై 8 (మన సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట, భూదేవి హిల్స్ లో బాలకృష్ణ అనే భూకబ్జా దారుడు పరికి చెరువు FTL ని ఆక్రమించి,స్మశాన వాటికలను ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నాడనని స్థానికులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, స్థానికులతో కలిసి పరికి చెరువును మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ సందర్శించి, ఆక్రమణలను పరిశీలించారు. సుమారు 500 కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, స్మశాన వాటికలో ప్రయివేటుగా రోడ్లు వేసి, ప్లాట్లుగా చేసి లక్షల రూపాయలకి అమాయక ప్రజలకు అమ్ముతున్నారని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వివరించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూముల రక్షణకు కృషి చేయాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తానని, చెరువులను కాపాడతానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఆర్ఐ రజనీకాంత్, సీనియర్ నాయకులు రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఓరుగంటి నరేష్ గౌడ్, గుమస్తా మధుసూదన్, నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి (జులై 08)మన సాక్షి**



తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం సందర్భంగా కొండాపూర్ గీతాంజలి ది గ్లోబల్ స్కూల్ లో వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు 'పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు " అంటూ పాఠశాల నుండి బయలు దేరి కొండాపూర్ పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ డివిఎన్ రావు ,ప్రిన్సిపాల్ నజ్మా జహోర స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందని వృక్షో రక్షిత రక్షిత: మొక్కలను పెట్టి మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. దీంతో ఆరోగ్యం బాగావుండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత వుందని, ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**నాచారం,జులై08,మన సాక్షి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం చౌరస్తా లో టీపిసిసి లెబర్ సెల్ వైస్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ అయిన శ్రీ దేవీ ముఖ్య అతిథిగా హారయ్యారు. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలు అందిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ పత్తి కూమార్, ఉప్పల్ బి బ్లాక్ అధ్యక్షులు సీతారామ్ రెడ్డి, సీనియర్ నాయకులు జి.క్రిష్ణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, సంతోష్ రెడ్డి, రామ్ రెడ్డి, చిలుకనగర్ మాజీ అధ్యక్షుడు బల్ రాజ్, మహేష్ యాదవ్, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఉమ, రెజ్యాన, మౌనిక, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి, రేవంత్ ప్రేమ్ కుమార్, నర్సింగ్ రావు, షరీఫ్, అజిమ్, శ్రీనివాస్ రెడ్డి, ద్రుపాకర్, వెంకటేష్, నరేష్, రాకేష్, శాంతి గార్డెన్ నరేష్, ఈసుపు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, జులై 07 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ప్రజా నాయకుడు తుది శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహానీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మనెయ్యా జిల్లా నాయకుడు కృష్ణ నాయక్,వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావా ధనుంజయ, బ్లాక్ కార్యదర్శి ఖలీల్, మాజీ ఎంపీపీ అనిత విజయ్,మైనార్టీ సెల్ ఎంఎ ఖాదర్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీలు అలిమ్, సురేష్ నాయక్,సోషల్ మీడియా కన్వీనర్లు నాజర్,మహేష్,ఖాదర్ ఖాద్రి,మైసయ్య,మహమ్మద్ రఫీ,మల్లేష్ నాయక్,శేఖర్ గౌడ్,జలాల్, కాలే మల్లయ్య, గాజుల శ్రీను,శ్రీనివాస రెడ్డి, పాల్గొన్నారు.

## ఇంటింటా ఎన్నోవేటర్ ఆవిష్కరణ.

**నారాయణపేట టౌన్, జూలై 08 మనసాక్షి :-**



తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ను కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను లాంచ్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్. డి. ఓ.ఏ. ఓ. నర్సింగ్ రావు, ఈ.డి.ఎం. విజయ్, మరియు టి. ఎస్. ఐ. సి. జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ ఆనంద్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కన్యాకుమారి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నల్లగొండ, జులై 08,మన సాక్షి:**



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుకొండా వెంకన్న,చౌగాని సీతారాములు అన్నారు.సోమవారం కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదనివారు అన్నారు. గీత కార్మికులు తాటిచెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుందనివారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికి ఈ సంవత్సరం కాలంలోసుమారు 520 మంది చనిపోయారనికొంతమంది వికలాంగులుగా మారారనివారు అన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్గ్రేషియా నెలలోపు ఇవ్వాలనివారు అన్నారు. 560 జీవో ప్రకారం గీత కార్మికులకు ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇవ్వాలని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ బోర్డు నిబంధనను తొలగించాలనివారన్నారు. తాడి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ఇచ్చే తక్షణ సహాయం జాప్యం జరుగుతుందనివారన్నారు.బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతీ యువకులను ఉపాధి కల్పించాలనిఅన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 14 లోపు నిర్మించాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వయ్య పాపన్న పేరు పెట్టాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటినా ప్రతి గీత కార్మికునికి 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, గీత కార్మికులకు మోటార్ బైకులు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర గుండ్ల అచ్చాలు వృత్తిసంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఉప్పల గోపాల్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులుకాసాని యాదయ్య,మామిడి హనుమంతు, సత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**రామసముద్రం,జులై 08,మన సాక్షి:**



రామసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసిన మండల ఎంపీపీ కుసుమ కుమారి ,వైస్ ఎంపీపీ రమణారెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి,భాస్కర్ గౌడ్ ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేనివి ప్రజలకు చేసిన మంచి పనులు రైతులకు అభివృద్ధి పనులు కానీ ఎవరూ మరిచిపోలేనివి అని తెలియజేసారు.ఇలాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేశారు కాబట్టి ప్రజలు వై ఎస్ ఆర్ రాజశేఖర్ రెడ్డిని మరిచిపోరన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ కుమారి, వైసీపీ సీనియర్ నాయకులు బాస్కర్ గౌడ్,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి ,వాల్మీకి అధ్యక్షులు దొడ్డిపల్లె ఆనంద, ఎంపీటీసీ రెడ్డెప్ప, తిమ్మయ్య, మంజు, కేశవ, హరినాయుడు శ్రీనివాస రాజు అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, సిహెచ్ ప్రకాష్, శివ ,నారాయణస్వామి, సర్పంచులు , ఎంపీటీసీలు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జయంతి వేడుకలకు విచ్చేసిన అభిమానులకు నాయకులకు ప్రజలకు మండల వైసీపీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 13,14,15 తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న తరగతులను జయప్రదం చేయాలని స్థానిక విజేత డిగ్రీ కాలేజీలో కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు సమాజ మార్పు కొరకు ఉపయోగపడతాయన్నారు. ఎస్ఎఫ్ఐ చదువుతూ పోరాడు చదువుకై పోరాడమని నినాదంతో విద్యారంగ సమస్యల పట్ల సమాజంలో ఉన్న సమస్యల పట్ల అధ్యయనం చేసుకుంటూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.ఎస్ఎఫ్ఐ నిర్వహించే ఈ శిక్షణా తరగతులు విజయంతం కావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులో జిల్లావ్యాప్తంగా 200 విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు.ఈ తరగతులు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో బకాయిలో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని కోరారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి టౌన్ నాయకులు అనిల్, సిపాయి,కిరణ్,వెంకటేష్,కార్తీక్,కవిత, కావ్య,ప్రసన్న,మురళీ,నవ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషి మాత దేవాలయంలో వారాహి నవరాత్రోత్సవములు



**సూర్యాపేట,జులై 08,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయం లో ఆషాఢ మాసంలో విశేషమైన నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం 3 వ రోజు దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించి మాట్లాడారు.సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ఎక్కువ గా ఉత్తర భారత దేశంలో ,ముఖ్యంగా తాంత్రికులు నిర్వహిస్తుంటారు అని తెలిపారు. ఈ వారాహి నవరాత్రి పూజల్లో పాల్గొన్న వారికి భూ సమస్యలు, సొంత ఇంటి కల తో పాటు ఎలాంటి దోషాలు ఉన్న నివృత్తం అవుతాయి అని తెలిపారు.అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టి అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమము లో దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యమా వెంకటేశ్వర్లు, బ్రహ్మండ్ల పల్లి శివ ప్రసాద్ భక్తులు ,నూక భవాని,శివ పార్వతి, మంగ,రజనీ,విజయ లక్ష్మి, సూర్యాకల, దనలక్ష్మీ,లీలావతి, శశిరేఖ,చంద్రకళ,కృష్ణ వేణి,కనక రత్నం, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తది తరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**అనంతగిరి,జులై 08,మన సాక్షి:**




గత.కొంతకాలంగా జడ్పీహెచ్ఎస్ త్రిపురవరం అనంతగిరి మండలం సూర్యాపేట జిల్లా పాఠశాలలో హిందీ మరియు వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసిన వాసంశెట్టి నాగేశ్వరరావు హిందీ, ఎర్రమల సునీత పి ఈ టి లు పదోన్నతి పై ఇతర పాఠశాలకు వెళ్లిన%శీ%దున వారికి ఘనంగా వీడ్కోలు సమావేశము పాఠశాలలో ఏర్పాటు చేయనైనది.. వీడ్కోలు సమావేశమునకు ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయనున్నది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు ఉపాధ్యానీయులు ఎమ్మెస్సార్ మూర్తి, పొనుగోటి కోటయ్య, నిరంజన్ రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, బాలోజీ, జాకీర్, రమాదేవి, గురవయ్య అవరమ్మ లు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి**

**సూర్యాపేట,జులై 08,మన సాక్షి:**



దేశంలో అన్ని వర్గాల ప్రజలకు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, డాక్టర్లకు అందరి రక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని న్యాయవాదుల రక్షణకు ఎలాంటి చట్టాలు లేక పోవడంతో అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనీ న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి కోరారు. సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రచాలంలో న్యాయవాదిని పోలీసులు సంకెళ్ళతో స్టేషన్కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించి మాట్లాడారు. ఓ న్యాయవాది అనే ఆలోచన చేయకుండా దేశద్రోహిగా, పెద్ద నేరాలు చేసినట్లుగా అరెస్టు చేసి తీసుకెళ్ళడం దుర్మార్గమన్నారు. సంబందిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ప్రతిసారి న్యాయవాదులను టార్గెట్లుగా చేయడం పోలీసులు, ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్నారు. కక్షిదారులకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఇరు వర్గాల నుంచి న్యాయవాదులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటారని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రశ్నించిన న్యాయవాదులపై ప్రభుత్వమే కక్ష్యలు కట్టి కేసులు పెడుతున్న పరిస్థితి సమాజంలో ఉందన్నారు. దేశంలో న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాలు చట్టాన్ని, రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, ఉపాధ్యక్షులు వరప్రసాద్రావు, కోశాధికారి వీరేష్ ఉమార్, మహ్మద్ అబ్దుల్ లతీఫ్: సుంకరి రవి, దండ వెంకటరెడ్డి, కొంపెల్లి వెంకటేశ్వర్లు, సరికొండ రామరాజు, టేకులపల్లి శ్రీనివాసరావు, సీనపల్లి సోమేశ్వర్, రేగటి శంకర్, రేగటి లింగయ్య, కోణం రఘురామయ్య, కోక రంజిత్కుమార్, ధాఖా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**




మిర్యాలగూడ డివిజన్ బాధలాపురం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన వ్యక్తి గాదెన బోయిన మట్టయ్య ,గాదేనబోయిన హరితెజూకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు పుస్తకాలు డొనేషన్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొంగరాల కిరణ్,బీసీ లీడర్ తిరుమలగిరి అశోక్,రాయల్చు నరసింహ నరేష్ ,ఆలపుటి శీను,కోడి రెక్క శైలజ గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్కూల్ హెడ్మాస్టర్ సత్యవతి, అంగనవాడి స్కూల్ టీచర్ రెడపంగి సునీత,ఆశా వర్కర్ అవిరెండ్ల రాణి,గ్రామ సిబ్బంది మనీ మహేష్ సి ఫర్ గుమ్మడవెల్లి రామనాథం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అశోక్ చేసిన సేవలు మరువలేనివి




**మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ గుప్త**

**శంకర్పల్లి: జులై 08: (మన సాక్షి):**

శంకర్పల్లి మాజీ సర్పంచ్ టి అశోక్ చేసిన సేవలు మరువలేనివని మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ గుప్త అన్నారు. సోమవారం మాజీ సర్పంచ్ అశోక్ వర్ధంతి సందర్భంగా మునిసిపల్ పరిధిలో ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అశోక్ కుమారులు వినయ్, అనిల్, విజయ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, గౌస్ ఖురేషి, నర్సింలు, శ్రీను, కన్నా గౌడ్ పాల్గొన్నారు.

# దళిత ఎస్ఐ ఆత్మహత్య పై విచారణ జరిపించాలని

**- పోలీసు శాఖలో కులవివక్ష పై సీఎం స్పందించాలి**

**మిర్యాలగూడ టౌన్, జూలై 08, మన సాక్షి:**



దళిత ఎస్ఐ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు డిమాండ్ చేశారు.సోమవారం దళిత ఎస్సై శ్రీరాముల,శ్రీనివాస్ ఆత్మహత్యపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన ఫలితం కుల వివక్ష వేధింపులను వివరించాడని పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు.సీఐ జితేందర్ రెడ్డి,కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్థాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు. పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడైరెక్క మల్లయ్య,రాధికా,జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొంగరాల వెంకటయ్య, బొల్లెంపల్లి రవి మంద సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు,.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**సూర్యాపేట,జులై 08,మన సాక్షి:**



జలయజ్ఞ ప్రదాత, సంక్షేమ సారధి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004, 2009వ సంవత్సరంలో రెండు పర్యాయాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పరిపాలన అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పాదయాత్ర చేసి కేంద్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషి సల్పారని తెలిపారు. అధికారంలో రాగానే ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ చేసి, దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరవెల్లి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కుంభం రాజేందర్, రవి నాయక్, గండూరి రాధిక రమేష్, వేములకొండ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలెబోయి నరసయ్య యాదవ్, గోదల రంగారెడ్డి,ఇస్ రార్ భాయ్ కర్ణాకర్ రెడ్డి, పిడమర్తి డిఆర్, వెన్న మధుకర్ రెడ్డి, అరుణ్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడి అనుమానాస్పద మృతి కేసును చేదించిన శంకర్పల్లి పోలీసులు

**ఇద్దరు అరెస్టు.. రిమాండ్ కు తరలింపు**



**శంకర్పల్లి: జులై 08: (మన సాక్షి):**

నాలుగు రోజుల క్రితం జరిగిన అనుమానాస్పద మృతి కేసును శంకర్పల్లి పోలీసులు చేదించారు. సీఐ హబీబుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4వ తేదీన పట్టణ పరిధి డబల్ బెడ్ రూమ్ ల పక్కన భీమయ్య అనే వృద్ధున్ని హత మార్చి నిందితులు పారిపోయారు. పోలీసులు ఇద్దరు నిందితులను సోమవారం పట్టుకొని విచారించగా.. భీమయ్యకు వరుస అయ్యే మనవరాలు మల్లీశ్వరి, అతని భర్త సాయికుమార్, భీమయ్య ముగ్గురు కలిసి మద్యం సేవించారు. తాగిన మత్తులో భీమయ్య.. నిందితుడు సాయికుమార్ ని పదేపదే తిట్టడంతో సాయికుమార్ కోపం తట్టుకోలేక ఆవేశంతో కూరగాయల కత్తి తీసుకోగా మల్లీశ్వరి భీమయ్య కాలు చేతులు పట్టుకుంది. సాయికుమార్ భీమయ్య మెడపై కత్తితో కోయల భీమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**దేవరకొండ,జులై 08,మన సాక్షి :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని భరతమాత నినాదాలతో తాటి కోల్ ఎక్స్ రోడ్ నుండి బస్టాండ్ వరకు ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ విద్యార్థి శక్తి జాతీయ శక్తి అంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది ఏబీవీపీ దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది మన దేశం లోకి అక్రమంగా చొరబడుతున్న బాంగ్లాదేశ్ ఉగ్రవాదులను మనదేశంలో అడుగుపెట్టకుండా చేసింది.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ నగర కార్యదర్శి లింగాల రాకేష్, నగర జాయింట్ సెక్రెటరీ అంకురి శ్రీకాంత్, ఈశ్వర్, సోషల్ మీడియా యలమల హేమ సుందర్, ఎం కె ఆర్ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, సైదులు, సిద్దు, భరత్, శివ, మహేందర్, మారుతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి బాధ్యతలు

**సూర్యాపేట,జులై 08,మనసాక్షి:**



తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో గల టూరిజం కార్యా లయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లి పటేల్ ను పూల దండలు,శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిసిసిబి మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్, దరావత్ వెంకన్న నాయక్, ఎడ్ల వీరమల్లు యాదవ్, షఫి , పారుక్, సైదిరెడ్డి, మండల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, దేవేందర్, ధర్మ తో పాటు పలువురు సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఉచిత వైద్యం అందించిన బుగ్గారెడ్డి హాస్పిటల్

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జులై 08, మనసాక్షి :**



అమ్రాబాద్ ఆర్యవైశ్య కు చెందిన నిరుపేదరాలు పద్మావతికి కాలు ఇన్ఫెక్షన్ అయ్యి నడవలేని పరిస్థితి ఉండడంతో బెజగం రమేష్ వారి తోటి బృందం స్పందించి వారికి తోచిన సహాయం చేసారు. అనంతరం గత పది రోజుల క్రితం మెరుగైన వైద్యం కోసం షాద్ నగర్ లో బుగ్గారెడ్డి హాస్పిటల్లో చేర్పించారు. వారు మానవత్వంతో ఒక లక్ష రూపాయల విలువగల వైద్యాన్ని ఆమెకు ఉచితంగా అందించారు. ఆమె ఇప్పుడు కొలుకున్నారు. ఇందుకు బెజగం రమేష్ వారి బృందం బుగ్గారెడ్డి హాస్పిటల్ యాజమాన్యం డా. అనురాగ్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బెజగం రమేష్ ఆర్యవైశ్య బృందం బుగ్గారెడ్డి హాస్పిటల్ యాజమాన్యం మనోహర్ రెడ్డి, డా. అనురాగ్ రెడ్డిలకు శాలువా పులమాలతో ఘనంగా సత్కరించారు.

# వైయస్సార్ పాలన దేశానికే ఆదర్శం

- వైయస్సార్ జయంతిలో నాయకులు



**మదనపల్లి, జూలై 8, మన సాక్షి :**

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం, అంగళ్లు గ్రామం చిన్నతట్టివారి పల్లి, దాదంవారిపల్లెతో పాటు వివిధ గ్రామాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కే వాసుదేవ రెడ్డి, అంగళ్లు, కనసానివారిపల్లె సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ముద్ర దామోదర్ రెడ్డి, కులదీప్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పేదల కోసం పాలన రాజశేఖర్ రెడ్డి సిద్ధాంతమని రుణమాఫీ చేసి అన్నదాతకు ఆపద్బాంధవుడయ్యాడన్నారు. విద్య, వైద్యం,చదువు, ఉద్యోగం, అందరికీ అందుబాటు లోకి తెచ్చి అసమానతలకు రూపుమాపిన క్రాంతి దర్శిఅన్నారు. జనం జీవితాలతో ఆయన మమేకమయ్యారన్నారు. తెలుగు నేల సస్యశ్యామలం చేయడానికి జలయజ్ఞాన్ని తలపెట్టారు. పేదవారికి ఇల్లు కట్టించారు. పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించారు. పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూపాయికి కిలో బియ్యం ఇచ్చారు. రైతులకు ఉచిత కరెంటు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాల సంక్షేమ పథకాలు జన జీవితాలతోనే పెన వేసుకున్న నాయకత్వాన్ని వైఎస్ పాలనలో చూసామన్నారు.

అందుకే వైయస్సార్ అనే మూడు అక్షరాలు తెలుగు వాడి గుండె చప్పుడుగా మారిందన్నారు. దశాబ్ద కాలం దాటినా పాలనలోని పున్నమి వెలుగులు పేదవాడి చిరునవ్వుగా మారాయన్నారు.అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన ఒక స్వర్ణ యుగమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి రెడ్డి, మధు, అమర్నాథ్ రెడ్డి, బండపల్లి కృష్ణారెడ్డి, మొలక గోపాల్ రెడ్డి, రాజశేఖర్, తెట్టు శ్రీనివాసులు, ఆరోగ్య పురం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం కేటాయించాలి.

- ఆర్థిక విశ్లేషకులు,విద్యావేత్త బడుగుల సైదులు

**కోదాడ టౌన్ జూలై 8,మనసాక్షి :**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా , రానున్న రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని ఆర్థిక విశ్లేషకులు విద్యావేత్త బడుగుల సైదులు సోమవారం నాడు కోదాడలో పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు వారికి అందించే నాణ్యమైన విద్య పైన ఆధారపడి ఉంటాయన్నారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 15 శాతం మేరకు పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి 2014 సంవత్సరంలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 11 శాతం కేటాయించారు, కానీ 2023 నాటికి అది 7.3 శాతానికి తగ్గింది అన్నారు. నిజానికి దేశంలోని చాలా రాష్ట్రాలు కన్నా తెలంగాణ రాష్ట్రం విద్యకు తక్కువగా బడ్జెట్ కేటాయిస్తున్నదని తెలిపారు .విద్య రంగానికి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల విద్యా బడ్జెట్ సగటున 15 శాతం వరకు ఉన్నదని విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మన ఊరు మనబడి కార్యక్రమాలు, ఉపాధ్యాయుల పదోన్నతులు ,నూతన నియామకాలు, రెండవ పిఆర్సి అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన, ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఏర్పాటు, విద్యార్థులకు నాణ్యమైన పోషక లతో కూడిన మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యా, ఉన్నత విద్యారంగంలో విద్యా ప్రమాణాలు పెంపొందించదానికి, విద్య , ఉపాధ్యాయుల సమస్య లు, పెండింగ్ బిల్లులు పరిష్కారం, ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం లాంటి ఉద్దేశాల దృష్ట్యా తప్పనిసరిగా రానున్న బడ్జెట్లో భారీగా 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు.

# మొహారం వేడుకలకు అంకురార్పణ



**రామసముద్రం,జులై 8,మన సాక్షి:**

మండలంలో మొహారం వేడుకలకు సోమవారం రాత్రి అంకురార్పణ జరిగింది. పురాతన కాలం నుండి ప్రతి ఏడాది మండలం లోని తిరుమలరెడ్డిపల్లె దిగువపేట, ఎగువపేట ఆర్.నడింపల్లె, గొల్లపల్లె లలో మోహరం వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అంకురార్పణ రోజు నుండి ముడునాళ్ళు, ఏడూనాళ్ళు,తొమ్మిది నాళ్ళు ఇలా తొమ్మిది రోజుల వరకు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.మత సామరస్యంగా, కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. తొమ్మిదవరోజు తిరుమలరెడ్డి పల్లె, ఆర్ నడింపల్లె దిగువపేట,ఎగువపేట నుండి ప్రత్యేక ప్రభలతో కూడిన పీర్లను ఊరేగింపు చేస్తారు .ఈ వేడుకలు చూడడానికి మండలంలోని ప్రజలే కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

# డిండి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

## ఆర్ సిఓ పై వెంటనే చర్యలు తీసుకోలి

## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు

**దేవరకొండ,జులై 08,మన సాక్షి :**



విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డిండి మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పై, డిండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై,గురుకుల పాఠశాలల సమస్యలు పట్టించుకోని ఆర్ సి ఓ పై వెంటనే చర్యలు తీసుకోని,విద్యార్థులకు న్యాయం చేయాలనీ, నాణ్యమైన బియ్యన్ని సరఫరా చేయాలనీ నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ కు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు,ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులతో మరియు సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలతో దూషిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం ప్రిన్సిపాల్ అని నిధుల దుర్వినియోగం చేస్తూ,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని, అవినీతి అక్రమలపై ప్రశ్నించిన విద్యార్థులను సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్ ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పాఠశాల నిధులపై విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోని డిండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై..పాఠశాల పరిసరాలను, విద్యార్థులు ఉన్నటువంటి గదులను పరిశుభ్రంగా ఉంచకపోవడం వలన గత వారం 10 రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులను ఎలుకలు కరవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాదేపాక సూర్యతేజ,జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ శంశోద్దీన్,అన్నేపాక అనిల్, బొల్లెద్దు శ్రీరామ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉద్యోగుల పై కఠిన చర్యలు

## సక్రమంగా పనిచేయకపోతే బదిలీ చేస్తామని హెచ్చరిక

## మున్సిపల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**



రాబోయే ఆగస్టు 15 లోపు మిర్యాలగూడ పట్టణంలో పారిశుభ్రతతో పాటు మున్సిపల్ ఆఫీసులో కూడా మార్పులను ప్రజలు గ్రహించేలా పని చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి సమయపాలన పాటించని ఉద్యోగుల పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులతో మాట్లాడుతూ.... మున్సిపల్ కార్యాలయంలో నేటి నుంచి బయోమెట్రిక్ సిస్టం పెట్టి అటెనెన్స్ క్లియర్ గా ఉండాలన్నారు. మున్సిపల్ ఉద్యోగులందరూ డ్రెస్ కోడ్ మెయింటైన్ చేస్తూ ఆఫీసుకు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని సూచించారు. సమయపాలన లేకపోయినా,ప్రజల సమస్యల పట్లా సక్రమంగా స్పందించకుండా తక్షణమే కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఇక్కడి నుంచి బదిలీ చేయడం జరుగుతుందన్నారు.

# విశ్వాసమే క్రైస్తవుల బలం..!!

## మంచి మనసు దేవుని నివాసమే

## పీలేరు, పుంగనూరు పాస్టర్లు

**మదనపల్లె, జూలై 8, మన సాక్షి:**



నేటి సమాజంలో అత్యధికంగా నిలకడలేని జీవితాలే కన్పిస్తున్నాయి. ఎక్కడికో ఈ పరుగు..అన్నట్లుగా హడావుడిగా సాగుతున్నాయి. ఈ పరిస్థితి లేకుండా నెమ్మది కల్గిన జీవితం కోసం దైవం పట్ల విశ్వాసం ఎంతో అవసరమని బైబిల్ చెబుతోందని పీలేరు, పుంగనూరు పాస్టర్లు సీఇ. జోసఫ్. కె. ప్రసాద్, బి. శ్రీరాములు పేర్కొన్నారు. వారు మదనపల్లెలో మాట్లాడుతూ క్రీస్తును అనుసరించేవారే క్రైస్తవులన్నారు. క్రైస్తవ్యం మతం కాదు మార్గమన్నారు. యేసు క్రీస్తుపై ఆధారపడి ఆయనపై నమ్మకం ఉండాలి. ఇది ఎలాంటి వారికైనా ఏ పరిస్థితుల్లో ఉన్న వారికైనా నిలకడను ఇస్తుందని కొరంధీయులకు అపోస్తలుడైన పౌలు రాసిన పత్రికలో పేర్కొన్నారన్నారు. విశ్వాసంతో ఎందరో భక్తులు అద్భుత, ఆశ్చర్యకర కార్యాలు చేసిన వైనాలు బైబిల్లో ఎన్నో ఉన్నాయన్నారు. యేసును దేవుడిగా కలిగిన వారు ధన్యులన్నారు. ఎవరు ఆయన్ను విశ్వసిస్తారో అలాంటి వారిపై ఆయన అనుగ్రహం ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా క్రైస్తవ్యం విశ్వాసంతో ముడిపడి ఉంటుంది. ఎన్నో అద్భుతాలు, గొప్ప కార్యాలు, ఆశ్చర్యకర కార్యాలు, స్వస్థతలు చేసిన యేసు ప్రభువు కూడా 'మీ విశ్వాసమే మిమ్మల్ని స్వస్థపరచింది'.. అని రోగులతో చెప్పిన మాటలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. భక్తుడైన యోబును ఎన్నో శ్రమలు చుట్టుముట్టినా ఎంతో ఓపికతో ఆపై అంతకుమించి నమ్మకం కోల్పోకుండా నిలకడగా విశ్వాసంతో నిలబడ్డాడన్నారు.విజయభారతి, నవీన్ కళ్యాణి, పల్లవి రెడ్డి, నిఖిల్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# షి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**మిర్యాలగూడ టౌన్,జూలై 08, మన సాక్షి:**




మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో మిర్యాలగూడ షి టీం ఆధ్వర్యంలో బాల బాలికలకు మారిన చట్టాల పట్ల,విద్యార్థుల కర్తవ్యం పట్ల అవగాహన కల్పించారు.స్థానిక షి టీం ఏఎస్ఐ సబిత ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు ప్రస్తుతం మారిన చట్టాల పట్ల, వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కొనే పర్యవసానాల పట్ల బాగా అవగాహనను ఏర్పరిచారు.ప్రస్తుతం మైనర్లు చెయ్యకూడని పనులు, వాటి వలన వారి తల్లి దండ్రులు చట్ట ప్రకారం పడే కష్టాలను వివరంగా వివరించారు.ఎక్కడైనా అసాంఘిక చర్యలు, ప్రమాదాలు, ఆడపిల్లలను అవమానించిన, వారి స్వేచ్ఛకు భంగం కలిగించిన వారి పట్ల కొత్త చట్టం ప్రకారం తీవ్ర కఠిన శిక్షలు పడతాయని తెలిపారు.తప్పు చేసిన పిల్లలే కాకుండా, మైనర్లు అయినందుకు, వారి తల్లి దండ్రులు కూడా శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. భారత ప్రభుత్వం భారత శిక్షస్మృతిని సరలీకరించి శిక్షలు త్వరగా పడేలా మార్పు చేశారని తెలిపారు.100 నెంబర్ కాల్ చేసినప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, జిల్లా, రాష్ట్రం పేరు ను వివరంగా చెప్పితే పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టి, ప్రజలను కాపాడే విధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా 8 నుండి 10 వ తరగతి పిల్లలు ఇంటి నుండి బడికి, బడి నుండి ఇంటికి వచ్చేటప్పుడు, పోయేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి అని చెప్పారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ అధ్యక్షత వహిస్తూ ప్రస్తుతం వ్యవస్థలో అపాయం పొంచి ఉన్నదశలో ఇటువంటి కార్యక్రమం పిల్లల్లో అవగాహన, పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం పెరుగుతుందని, ఆత్మ రక్షణను ఎలా చేసుకోవాలో కూడా తెలుస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టి. సుజయ్ కుమార్, డైరెక్టర్ జిన్సి జయరాజన్ పాల్గొన్నారు. తదితర సిబ్బంది కూడా,పాల్గొని విజయవతం చేశారు.విద్యార్థులు, వారి తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్ నిర్మాణం ఆపాలి గ్రామస్తుల డిమాండ్

**మందమర్రి రూరల్.జులై8మనసాక్షి.**

రైస్ మిల్ నిర్మాణం జరుగుతే పంటలు నష్టపోతామని మందమర్రి మండలం సారంగపల్లి రైతులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండలంలోని సారంగపల్లి శివారులోని 9 సర్వే నంబర్ లో గల ఎకరం భూమిలో తుమ్మిశెట్టి విజయకుమార్ మందమర్రి నివాసి గత కొన్ని రోజులుగా రైస్ మిల్ నిర్మాణం చేపట్టడం జరిగింది అందుకుగాను రైస్ మిల్ నిర్మాణానం గ్రామపంచాయతీ అనుమతుల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అందుకు చుట్టుపక్కల రైతులు మా పంటలు నష్టపోతామని రైస్ మిల్ నిర్మాణం ఆపాలని గ్రామస్తులైన చుట్టుపక్కల పొలాల రైతులు కాసర్ల రమేష్ పెద్దపల్లి వెంకటస్వామి పెద్దపల్లి ఓదన్న కాసర్ల శ్వేత లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# నూతన చట్టాలపై అవగాహన ఎంతో అవసరం

**ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి**

**కూకట్ పల్లి,జూలై 08 (మన సాక్షి )**

నూతన చట్టాలపై ప్రజలలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని ఉస్మానియా యూనివర్సిటీ పీజీఆర్ఆర్ సీడీఈ డైరెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి అన్నారు. న్యాయం కోసం పోరాడే యువ న్యాయవాదుల సందడితో కూకట్ పల్లి "అనంత న్యాయ కళాశాల" మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ మారుమ్రోగింది. కోవిడ్ టీకా కు సంబంధించిన అప్పీల్ కేసు అంశం పై జరిగిన పోటీలో 24 బృందాలుగా కళాశాల న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజులగా జరిగిన ఈ కార్యక్రమంలో చివరిరోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, అనంత లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమతి లు ముఖ్య అతిథులుగా హాజరై న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు న్యాయ విద్యార్థులకు మంచి అవకాశం అని అన్నారు. నూతన చట్టాలు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్,




బీఎస్ఏ ల ఆవిర్భావం, ఆవశ్యకత పై లోతైన అవగాహన అవసరమని స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమతి మాట్లాడుతూ ఈ పోటీ న్యాయ విద్యార్థులలో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచడమే కాకుండా, వారిలో మౌఖిక నైపుణ్యాలు, విశ్లేషణాత్మక సామర్థ్యాలను, మనోధైర్యంను పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచిందన్నారు. పోటీలలో అశోక్ రెడ్డి తిప్పని బృందం (ఇందిరా, రెయాశ) అత్యుత్తమ ప్రతిభను చాటి, విజేతగా నిలిచారు. అంతేకాకుండా ఉత్తమ మెమోరియల్ గా కూడా అశోక్ రెడ్డి "మెమొరండమ్" ఎంపికయ్యింది. ఎన్. సాయితరుణ్ నేతృత్వం లోని టీం (ఆర్.రవికుమార్, బి.జ్ఞానేశ్వరి) రన్నర్ గా, వందనను ఉత్తమ మ్యూటర్ గా, ఉత్తమ రీసెర్చర్ గా ఎం. నవ్యకాంత్ లను న్యాయనిర్ణేతలు ప్రకటించారు. అనంతరం గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అవార్డులను అందజేయగా పోటీలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ లను అందజేశారు.

అశోక్ రెడ్డి బృందంకు విద్యార్థుల ప్రశంసల వర్షం:న్యాయ చట్టాలపై అవగాహన, వాద-ప్రతివాదనలతో వారు కనబరచిన మెలకువల తీరు, న్యాయ పరమైన చిక్కులను చేదించే విధానం, న్యాయమూర్తులను ఒప్పించిన విధానం, క్రమశిక్షణగా ప్రతి ప్రతివాదన లతో ఇరుకున పెట్టే తదితర అంశాలపైన అశోక్ రెడ్డి బృందం అత్యుత్తమ ప్రతిభను చాటారు. దీంతో ప్రధమ విజేతగా నిలవడంతో పాటు, ఉత్తమ మెమోరియల్ అవార్డును కూడా దక్కించుకోవడంతో.. అశోక్ రెడ్డి బృందం పై కళాశాల అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు ప్రశంసల వర్షం కురిపించారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నమూనా ఎన్నికలు

**ఇల్లంతకుంట జులై 08, మన సాక్షి**

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నమూనా ఎన్నికలు (మాకు పోలింగ్ )నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి తెలిపారు. పాఠశాల హెడ్ బాయ్ గా అభినాష్ సిఈసి సెకండ్ ఇయర్, హెడ్ గర్ల్ గా మోక్షిత బైపీసీ మొదటి సంవత్సరం, అగ్ని హౌస్ కెప్టెన్ గా సిద్దు, వైస్ కెప్టెన్ గా అఖిల, బ్రహ్మోష్ కెప్టెన్ గా శైనితేజ, వైస్ కెప్టెన్ గా వర్షత,పృథ్వీ హౌస్ కెప్టెన్ గా హర్షవర్ధిని, వైస్ కెప్టెన్ గా రాహుల్, సౌర్య హౌస్ కెప్టెన్ గా మహిత, వైస్ కెప్టెన్ గా అక్షిత్ కుమార్ ఏన్నికైనట్లు తెలిపారు.ఎన్నికైన విద్యార్థులు పాఠశాలలో నాయకత్వం వహిస్తారని, విద్యార్థులకు ధ్రువ పత్రాలు అందజేసిప్రమాణం చేయించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రేఖాగౌడ్ కు సన్మానం

**గజ్వేల్,జూలై08,మనసాక్షి**

గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బాలగోని రేఖా గౌడ్ ను సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని రేఖా గౌడ్ నివాసంలో మహిళా నాయకురాలు కంకణాల నిర్మల ఆధ్వర్యంలో రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మ మధు,గుర్రం గణేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జులై 07, మనసాక్షి :**

బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం దక్కలేదని, గౌరవం లభించలేదని పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం లభించడం లేదని త్వరలోనే ఆ విషయాలు వెలుగు చూడబోతున్నాయని.. పార్టీని విడిచి వెళ్లినవారు తమ సొంతింటి బిడ్డల్లా ఎల్లప్పుడూ పార్టీలోకి రావచ్చని వారిని కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో షాద్ నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి సభలో నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కన్నతల్లి లాంటి టిఆర్ఎస్ పార్టీలో



ఉంటూ ఆత్మగౌరవం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నవీన్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ జెడ్పిటిసిలు, స్వరూప, శ్రీలత సత్యనారాయణ, రాగమ్మ, ఆయా మండలాల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ పద్మా రెడ్డి శ్రీధర్ రెడ్డి, మెండే కృష్ణ, హఫీజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు భీశ్వ రామకృష్ణ, మామిడి పల్లి మాజీ ఎంపీటీసీ మాధవీ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన ఏడీఏ

**కంగ్టి, జూలై 08, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల చౌకన్ పల్లి గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న ఖరీఫ్ పంటలను ఏడిఏ నూతన్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ మేరకు పెసర, పత్తి,సోయా, పంటలను పరిశీలించారు.రైతులు చేపట్టావలసిన చర్యలపై రైతులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం తెల్ల దోమ నివారణకు థయామెథాక్సామ్ ఇతర మందులను పంటపై పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో నాగేందర్, కార్యదర్శి అజీమ్,రైతులు తదితరులు ఉన్నారు.

# డాక్టర్ గీతకు వైద్యరత్న పురస్కారం ప్రధానం.

**నారాయణపేట టౌన్, జూలై 08 మనసాక్షి :-**



జిల్లా కేంద్రంలోని గీత హాస్పిటల్ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ సమాజంలో పేద ప్రజల బాగుకోరకు పలు ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినందున ఆమె అందించిన వైద్యసేవాలను గుర్తించి హైదరాబాద్ మదర్ ఫౌండేషన్ వారు సోమవారం హైదరాబాద్ లో రవీంద్రభారతిలో జాతీయ డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు డాక్టర్ గీతాను శాలువాతో సన్మానించివైద్య రత్న పురస్కారాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రాణం పోసే దేవుడు కన్నా ప్రాణం నిలిపే వైద్యులు మిన్న అని దైవ సమానులు వైద్యులని సమాజంలో పేదలకు డాక్టర్ గీత విశ్వనాథ్ అందించిన వైద్యసేవలు అభినందనీయమని అన్నారు. వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ గీతను పట్టణ ప్రముఖులతో పాటు వైద్యులు, వ్యాపారస్తులు పలువురు అభినందించారు.

# మియాపూర్ భూముల కబ్జా కేసు ఏ1 నింధితురాలికి బెయిల్ మంజూరు

**శేరిలింగంపల్లి ( జులై 08)మన సాక్షి**

శేరిలింగంపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మియాపూర్ భూముల ఆక్రమణల కేసులో కీలక పరిమాణాలు వెంటవెంటనే జరిగిపోతున్నాయి. మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లలో ఆక్రమణలకు యత్నించిన వారు పోలీసుల మీద రాళ్లదాడికి దిగడం తెలిసిందే. అయితే ఈ పరిణామంతో స్పందించిన పోలీసులు ఆందోళనకారులను భారీ పోలీసు బలగాలతో అక్కడి నుండి పంపించేసిన విషయం తెలిసిందే. భూముల ఆక్రమణలకు, పోలీసులపై దాడికి కారణమయ్యారు అంటూ మొత్తం 83 మందిపై కేసులు పెట్టగా అందులో ఇది వరకు 60 మందిని అరెస్ట్ చేశారు. మరో 23 మంది అప్ స్కాండింగ్ లో ఉన్నారంటూ పోలీసులు ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసినట్లు సమాచారం. ఈ భూ ఆక్రమణలకు ఆజ్యంపోసి, పోలీసులపై దాడులకు యత్నించడంలో సంగీత అనే మహిళ కీలక భూమిక పోషించింది అంటూ ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు హత్యాయత్నంతో



పాటు, భూ ఆక్రమణలకు యత్నం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిందని, స్థలాలు ఇప్పిస్తానని మోసం చేసింది అంటూ పలు సెక్షన్ల కింద సంగీతపై కేసులు నమోదు చేసి ఆమెను ఏ1 గా పేర్కొన్నారు. మియాపూర్ గొడవల అనంతరం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. అయితే ఇంతటి ఘటనకు కారణమైన సంగీతకు తాజాగా బెయిల్ మంజూరు అవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పోలీసులపైనే దాడికి కారణమైందని, భూ ఆక్రమణలకు ఆజ్యం పోసిందని చెబుతున్న సంగీతకు ఇంత త్వరగా బెయిల్ రావడం వెనక ఎవరున్నారన్నది హాట్ టాపిక్ గా మారింది.

# తడ్కల్ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ గా కె.మహేందర్

**కంగ్టి, జూలై 08, మన సాక్షి :-**

కంగ్టి మండల తడ్కల్ ఏపీజీవీబీ బ్యాంక్ నూతన మేనేజర్గా కె.మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత మూడేళ్ల పాటు ఇక్కడ పనిచేసిన మేనేజర్ చంద్రశేఖర్ ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. అయితే తాజాగా సిద్దిపేట జిల్లా నుంచి మహేందర్ బదిలీపై తడ్కల్ ఏపీజీవీబీ బ్యాంక్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖాతాదారులు బ్యాంకులో డిపాజిట్లు చేసి సహకరించాలని కోరారు.



# వెద సాగు పద్ధతి వరి పైర్ల పరిశీలన

**గజ్వేల్,మర్కుక్,జూలై08,మనసాక్షి**

మర్కుక్ మండలంలోని పలు గ్రామాలలో వెద సాగు చేసే వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి పరిశీలించారు.వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయి.నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%-%30 కేజీల విత్తనం అవసరం ఉంటుంది.నారు పెరగడానికి 30రోజుల సమయం పడుతుంది.నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుంది.వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ.6వేలు ఖర్చు అవుతుంది.వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుంది.కూలీల ఖర్చు అసలే ఉండదు.ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు మాట్లాడుతూ విత్తనం వేసుకోవచ్చు.వరిలో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోంది.నారుమడిలో ఆశిస్తే మొక్కలు,పిలక దశలో ఆశిస్తే ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయి.ఆలస్యంగా లేకా ముదురు నారు నాటడం,కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి,సూర్యరశ్మి



రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ,నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలం.ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుంది అని తెలియజేసారు.కావున రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలి అని తెలిపారు.అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా.లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ.లీటరు నీటికి చొప్పున కలుపు పిచికారి చేయాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. డీఎస్పీ ఎన్. లింగయ్య.




**నారాయణపేట టౌన్, జూలై 08 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలో సోమవారం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 06 అర్జీలు వచ్చాయని డిఎస్పి తెలిపారు. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట టౌన్, జూలై 08 మనసాక్షి :-**



మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి మెడికల్ కాలేజీ దగ్గర వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని సూచించారు. వర్షాలు సకాలంలో పడాలంటే మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 75వ జయంతి.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జులై 08, మనసాక్షి :**



తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌరస్తాలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో జరిగిన ఈ నివాళి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల జీవితాలను, ఆరోగ్యాలను కాపాడిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలంలో ఒకే గ్రామంలో 400 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని అన్నారు. జల యజ్ఞం పేరిట ఉమ్మడి పాలమూరు జిల్లాలో భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులకు మహర్దశ కల్పించారని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనేక అభివృద్ధి సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు తీసుకువచ్చారని, పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకొని తను భౌతికంగా మరణించినా ఇంకా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు పండ్లు, బ్రెడ్ ఉచితంగా ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కర్తలు

**ఆగస్టు 3 లోగా తమ వివరాలు పంపాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ధర్మారం జులై 8 మన సాక్షి ( ప్రతినిధి).**

ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటాఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణ లలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధా నించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.
ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ఈడిఎం కవిత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఇన్నోవేషన్ మిత్ర మునింధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, జులై 08, మన సాక్షి:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా" వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా" వైయస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు. 58లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థుల జీవితాలు మార్చిన గొప్ప నాయకుడు వైఎస్ అని అన్నారు. వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు జగన్ నాయక్, లాలూ నాయక్, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, శంకర్ గౌడ్, కోట్ల జగదీష్, వరికుప్పల శ్రీనివాస్, మధు నాయక్, సుక్య నాయక్, భీమ్ సింగ్ నాయక్, మల్లయ్య, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**ఇల్లంతకుంటజులై 08, మన సాక్షి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుభూంపల్లి రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ ఫొటోకు పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణిచేశారు. ఈకార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గఅధికార ప్రతినిధి పసుల వెంకటి, కరుణాకర్ రెడ్డి, బట్టిచంద్రమౌళి,ఎల్లారెడ్డి,ప్రభాకర్, అశోక్, రాకేష్ శంకర్, నారాయణ, ఉస్మాన్, శ్రీనివాస్,సత్యవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థమే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నకిరేకల్,జులై 08,మనసాక్షి:**



జాతీయ రహదారి పైన ప్రయాణించే వారికి ప్రమాదం జరిగినప్పుడు మెరుగైన వైద్యం అందించేందుకే ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కేతేపల్లి మండలం కొర్లపాహడ్ టోల్ వద్ద నూతనంగా నిర్మించనున్న ట్రామ కేర్ సెంటర్ కు భూమి పూజ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్ %ಡ%బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఐదు కోట్ల నిధులతో నిర్మించనున్న ట్రామ కేర్ సెంటర్ కు నిధులు అందిస్తున్న ఏడిపి సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు.రెండు నెలల్లో ట్రామ కేర్ సెంటర్ ను ప్రారంభించుకుందాం అన్నారు.2009లో హైదరాబాద్-విజయవాడ హైవే నాలుగు లైన్ల రోడ్డును నిర్మాణం చేశామన్నారు.ఇదే హైవే ని ఈ సెప్టెంబర్ లో ఎక్స్ ప్రెస్ హైవేగా నిర్మాణం చెసేందుకు పనులు చేపట్టానున్నట్లు చెప్పారు.త్వరలో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు మూసి నీరును అందిస్తామన్నారు.ఆగస్టు 15 లోగా రైతులకు 2 లక్షల రుణం మాఫీ చేస్తామని,రెండు రాజధానిలను కలిపే నల్లగొండ జిల్లాని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నేషనల్ హైవే 70 కిలోమీటర్లు ప్రయాణం నకిరేకల్ నియోజకవర్గంలోనే ఉందినీ ఏదైన ప్రమాదం జరిగే తక్షణమే చికిత్స అందించే విధంగా ఈ ట్రామ కేర్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుంది చెప్పారు...ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,
జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూర్యాపేట ఎస్పి సన్ ప్రీత్ సింగ్, ఆర్ %ಡ%బి సెక్రటరీ దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర తొలి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , బిసి ఫైనాన్స్ కార్పొరేషన మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య , డి సి ఎం ఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతి



**కుత్బుల్లాపూర్ జులై 8 (మన సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతిని పరిష్కరించుకొని షాపూర్ నగర్ చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ,ఉచిత విద్యుత్తు వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్ఆర్ ప్రవేశపెట్టన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు వైఎస్ఆర్ ఎప్పటికి తమ గుండెల్లో పెట్టుకుంన్నారు . పేదల కోసం పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్ అని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రాజేంద్రనగర్ జూలై 8, మనసాక్షి :**




వర్షాకాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బండ్లగూడ జాంగిర్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం సోమవారం మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్,డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన "ప్రెవేన్షన్ ఈస్ బెటర్ దేన్ క్యూర్ "అనే తీమ్ తో హిమాయత్ సాగర్ కౌన్సిల్ సమావేశ మందిరం లో పురపాలక శాఖ, ఆరోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశం లో మేయర్ మాట్లాడుతూ విష జ్వరాలకు దోమలు వాహకాలుగా ఉంటాయని దోమలు పెరగకుండా మునిసిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని, ప్రజలు చెత్తను రోడ్లపై పడవేయకుండా ఆటోలకు ఇవ్వాలని, రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాదులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలా చేయొద్దని ప్రజలను కోరారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులపై ప్రతీ డివిజన్లో అవగాహన కార్యక్రమాలు కల్పించి ప్రజలకు చైతన్యం కల్పిస్తామని పేర్కొన్నారు.కమీషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ప్రతి రోజు ఎంతో కష్టపడుతూ పరిసరాలను శు భ్రం చేస్తున్నారని, పరిసరాల పరిశుభ్రతే ప్రజలకు శ్రీరామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్ చంద్ర, మెడికల్ ఆఫీసర్ డా.పద్మ, ఎస్ యూ ఓ శ్రీనివాస్, సి హెచ్
ఓ విమల, డా.షర్ఫుద్దీన్, ఆర్ఓ , ఆర్ ఐ లు, శానిటరీ ఇన్స్పెక్టర్, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, శానిటరీ జవాన్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# మరువలేని మహనీయుడు వైయస్సార్.

## ఘనంగా వైయస్ జయంతి వేడుకలు.

**మంగపేట జులై 8, మన సాక్షి ప్రతినిధి**



సమాజం మరువలేని మహనీయుడు జాతి గర్వించదగ్గ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ. వైఎస్ఆర్ అంటే సంక్షేమ సారధి అని కొనియాడారు ఆయన పాలనలో రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక పథకాలను అమలు చేశారన్నారు దండగలా పడి ఉన్న వ్యవసాయ రంగాన్ని పండగ చేసిన అపర భగీరథుడు వైయస్సార్ అని సాంబశివరెడ్డి అన్నారు. అనంతరం అకినేపల్లి మల్లారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నాగేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ సరోజా, ఎస్ జి టి రామ్ సింగ్, వికాస్ అగ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పూర్ణ ప్రసాద్, తిరుపతిరావు, శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, తొండపు శ్రీనివాసరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలకు ఆద్యుడు మేయర్ వెంకట్ రెడ్డే

**నాడు ఫెన్సింగ్ వేయించింది నిజం కాదా**
**మేయర్ వెంకట్ రెడ్డి పై రెచ్చి పోయిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు**



**మేడిపల్లి, జులై 08 (మన సాక్షి):-**

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ రెవెన్యూ సాలర్జంగ్ కంచే భూములలో సీలింగ్ భూములను తెరమీదకు తెచ్చిందే పీర్జాదిగూడ మేయర్ వెంకట్ రెడ్డి అని పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , కార్పొరేటర్లు ఆరోపించారు.ఈ మేరకు పీర్జాదిగూడ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్పొరేటర్లు పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలక వర్గం ఏర్పాటైన ఆనంతరం మేయర్ వెంకట్ రెడ్డి పర్వతాపూర్ లో సీలింగ్ ల్యాండ్స్ ఉన్నాయని చెప్పి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి కౌన్సిల్ లో తీర్మానం చేసి ముప్పై లక్షల రూపాయలు వెచ్చించి సీలింగ్ భూములకు ఫెన్సింగ్ వేసిమ మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అనంతరం నాయనో భయానో వేరే వాళ్ళ భూములను తన అనుయాయులకు కట్టపెట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇయ్యాల ఆయన అవినీతి బండారం ఎక్కడ భయట పడుతుందోననే భావనతో ఆందోళన డ్రామాలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లేకపోతే నీకు మేయర్ పదవీ ఎక్కడిదని రాజకీయంగా భిక్ష పెట్టిన సుధీర్ రెడ్డిని ఏకవచనంతో విమర్శలు చేసే స్థాయి నీకుందా అని దుయ్యబట్టారు.

**మేయర్ విధానాలు నచ్చకనే పార్టీ మారినం**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు, అవినీతి అక్రమాలను సహించలేకనే తాము బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని కార్పొరేటర్ అమర్ సింగ్ అన్నారు.నాడు సీలింగ్ భూమంటూ గగ్గోలు పెట్టిన మేయర్ నేడు సర్వే నెంబరు1 లోని సీలింగ్ ల్యాండ్ లో తన అనుచరుల నిర్మాణాలు కులుస్తుంటే ఆందోళన చేస్తున్నాడాని విమర్శలు చేశారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ లో అభివృద్ధి అంటూ ప్రచారం చేసిన మేయర్ అంతే స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కేటీఆర్, కవితా తన జేబులో ఉన్నారని తనను ఎవరు ఎమీ చెయ్యలేరంటూ ఇష్టానుసారంగా వ్యవహరించే తీరు నచ్చకనే కార్పొరేటర్లు పార్టీ మారినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్,నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం బుచ్చియాదవ్,పప్పుల అంజిరెడ్డి,శ్రీకాంత్ గౌడ్, బొడిగే కృష్ణ, ఈశ్వర్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ పంచాయతీలో దంపతుల పై దాడి... రెండు నెలల గర్భిణీ పై దాడి చేశారని ఫిర్యాదు

**నేలకొండపల్లి, జులై 8 మన సాక్షి:**



భూ పంచాయతీలో దంపతుల పై దాడి చేశారని స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో గత కొంత కాలం భూ పంచాయతీ నడుస్తుంది. గ్రామానికి చెందిన నెల్లూరి రామకృష్ణ తన సమస్య ను పరిష్కరించాలని ల్యాండ్ సర్వేయర్ కు ఫిర్యాదు చేయటంతో సోమవారం సర్వే కు అధికారులు వచ్చారు. ఈక్రమంలో రామకృష్ణ ఆయన భార్య వాణి లు సర్వే వద్ద కు వెళ్లగా గ్రామానికి చెందిన పక్క రైతు వీరి తో వాగ్వివాదం కు దిగి, దాడి చేశారని వాపోయారు. తన భర్త గాజు కన్ను పై దాడి చేశారని, అదే విధంగా తాను రెండు నెలల గర్భిణీ అని తెలిసి కూడ తన పై దాడి చేశారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి లో గాయపడ్డ బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం ప్రభుత్వ హస్పిటల్ చికిత్స చేయించుకున్నారు. తన భూమి పై సమగ్ర విచారణ నిర్వహించి న్యాయం చేయాలని దంపతులు కోరారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలి. బీజెపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**నేలకొండపల్లి, జూలై 8 మన సాక్షి:**




ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హమీలు అమలు కోసం సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను తహశీల్దార్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల వ్యవసాయం రుణాలను బేషరత్ గా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పెట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతీ ఎకరానికి అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు లకు ప్రభుత్వం చెప్పిన విధంగా రూ.15 వేలు ఆర్థిక సహకారం అందించాలని కోరారు.వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12, వేల ను ఇవ్వాలని కోరారు. ప్రధానమంత్రి పంటల భీమా యోజన ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 200 రోజులు దాటినా ప్రభుత్వం హమీలు అమలు చేయటం లేదని మండిపడ్డారు. రైతులను మోసం చేయాలని చూస్తే రైతుల పక్షానా బీజేపీ కిసాన్మోర్చా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ. మండల కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం. ఇస్లావత్ నాగేశ్వరరావు, బాజా రామకృష్ణ, డి.వీరునాయక్, సయ్యద్ మోహినుద్దీన్, అడపాల శ్రీనివాస్,పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు ప్రజల ఓటు

**దేశాభివృద్ధి కోసమే మోడీ ఆలోచన**
**బిజెపి కార్యవర్గ సమావేశాల్లో పురంధేశ్వరి**



**రాజమహేంద్రవరం:** వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రజలు ఓటు వేశారని భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన భాజపా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమి విధానాలకు అనుకూలంగా ప్రజలు ఓటు వేశారన్నారు. ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఎదగడం వల్లే అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. దేశాభివృద్ధి కోసమే ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. మూడోసారి బాధ్యతలు చేపట్టాక పేదలకు 3 కోట్ల ఇళ్ల పథకంపై ప్రధాని మోదీ మొదటి సంతకం చేశారని చెప్పారు. రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లను జమచేస్తూ రెండో సంతకం చేశారని గుర్తు చేశారు. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. వైసీపీ పాలన ఏపీలో ఎమర్జెన్సీని తలపించిందని పురందేశ్వరి వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. జగన్ ఎంత నొక్కేసారో ప్రజలు గమనించి ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. బాధ్యతతో మెలుగుతూ ఏపీ అభివృద్ధికి సహకరిద్దామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదిగిందన్నారు. 2019లో బీజేపీకి 23 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో 24 కోట్ల ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓట్ల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఎంపీ సీట్ల సంఖ్య కొంచెం తగ్గిందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ఏపీకి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు అధికారం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.రాజమండ్రిలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర మంత్రులు మురుగన్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎంపీలు సీఎం రమేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కామినేని శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్ రాజు, సుజనాచౌదరి, ఈశ్వరరావు, పార్థసారధిహాజరయ్యారు.



# జగన్ అక్రమాస్తుల కేసులో నిమ్మగడ్డ ప్రసాద్‌కు చుక్కెదురు

**జగన్ అక్రమాస్తుల కేసులో పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది.**

**హైదరాబాద్:** జగన్ అక్రమాస్తుల కేసు నిందితుడు, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ ఛార్జిషీట్ నిందితుల నుంచి నిమ్మగడ్డ ప్రసాద్‌ను తొలగించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ మేరకు ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. కేసు నుంచి తొలగించాలని కోరుతూ సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ వేసుకోవడానికి అనుమతినిచ్చింది. నిమ్మగడ్డ డిశ్చార్జి పిటిషన్ వేస్తే ఈ తీర్పును పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని సీబీఐ కోర్టుకు హైకోర్టు సూచించింది.గుంటూరు, ప్రకాశం జిల్లాలో వాన్‌పిక్ ప్రాజెక్టుకు ఉమ్మడి ఏపీలో వైఎస్ఆర్ ప్రభుత్వం సుమారు 13వేల ఎకరాల భూములను కేటాయించింది. వాన్‌పిక్ ప్రాజెక్టు ముసుగులో నిమ్మగడ్డ ప్రసాద్ సుమారు రూ. 1,426 కోట్ల విలువైన భూములను కేవలం రూ.165 కోట్లకే దక్కించుకున్నారని సీబీఐ అభియోగం మోపింది. ప్రతిఫలంగా జగన్‌కు నిమ్మగడ ్డ ప్రసాద్ రూ. 854 కోట్లు లంచం ఇచ్చారని ఛార్జిషీట్‌లో వెల్లడించింది. నిమ్మగడ్డ ప్రసాద్‌తో పాటు ఛార్జిషీట్‌లోని నిందితులపై సీబీఐ కోర్టు విచారణ జరుపుతోంది. అయితే తన పేరు తొలగించాలంటూ నిమ్మగడ్డ ప్రసాద్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఈ కుట్రలో నిమ్మగడ్డ ప్రసాద్‌దే కీలక పాత్ర అని సీబీఐ వాదిస్తోంది.

# ఖరీదైన విద్యకు కళ్లెం వేయలేమా !

జాతీయ విద్యావిధానాం భ్రష్టుపట్టిందనడానికి ఇటీవలి నీట్ పరీక్షల గందరగోళమే నిదర్శనం. యధేచ్చగా పేపర్ల లీకేజీ వ్యవహారం విద్యార్థుల మనో స్థయిర్యం దెబ్బతీసింది. ఇలా చేస్తే విదేశాల్లో కూడా మన పరువు పోతుంది. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలఅఉ చాలానే జరిగాయి. వాటిని సమర్థించుకునే ప్రయత్నం మాత్రమే జరిగింది. నిజానికి ఇది దేశవ్యాప్త సమస్యగా మారింది. లీకేజీలను అరికట్టి అందుకు పాల్పడ్డ దగుల్బాజీలను కఠినంగా శిక్షించాలి. అలాగే ఇందుకోసం పార్లమెంటులో కఠిన చట్టాలు తీసుకుని రావాల్సి ఉంది. ఇకపోతే దేశంలో విద్య కరీదైనదిగా మారింది. విదేవీ విద్య కూడా ఖరదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో పాటు, ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రధాని మోడీ ప్రకటించారు.. కానీ దేశం ఇంకా మూడు ట్రిలియన్ డాలర్ల మార్కే దాటలేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 83 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికితోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతం గా పెంచేసింది.

# రౌడీ షీటర్ల పై పోలీస్ నిఘా

**కురవి. జులై. 8 మన. స్సాక్షి:**



మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్..మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూతగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ సీఐ దేవేందర్, ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలి

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా జూలై 08 మన సాక్షీ**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుల నుండి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలను క్షుప్తంగా వింటూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు సోమవారం నాడు, రెవెన్యూ శాఖ 50, డిఆర్డిఏ 10 , విద్యుత్ శాఖ 2, మున్సిపల్ శాఖ 8, పోలీస్ 2, వైద్య ఆరోగ్యశాఖ 1, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (205) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, డివిఎచ్ఓ మరియన్న, డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.వైయస్ రాజశేఖరెడ్డి 75వ జయంతి వేడుకలు



**గజ్వేల్,జూలై08,మనసాక్షి**

సోమవారం రోజు ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై యస్ రాజశేఖరెడ్డి 75వ జయంతి సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద వారి చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి సంభారాలు చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మల్లేశం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, యువజన అధ్యక్షులు పర్శరాములు,ఎస్సీ సెల్ కొమ్ము మల్లికార్జున్,మాజీ ఎంపీపీ,అనసూయ కనకరములు,దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేంధర్,చిరంజీవి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్,ఎన్ఎస్ యు ఐ త్రినేష్,మండల యువజన నాయకులు,సిద్దులు,ఉప్ప సర్పంచ్ రమేష్,బంధరం ప్రెసిడెంట్ వెంకట్,తిమ్మారెడ్డి పల్లి ప్రెసిడెంట్ బ్రహ్మం, నాగరాజు,మిద్దె సురేష్, ర్యగాళ్ల రాజు,రేపాక రాజు,గంగాధర్,వార్డ్ నరేశ్,భాస్కర్,రాజశేఖర్, మల్లేశం,భాను,వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.